THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ వార్తిక

Estd. 1926 | ౦౦౦ | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 300 ** హైద్రాబాద్, బుధవారం, 17-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

శ్రీమతి భానుమతికి, డా॥ నారాయణ రెడ్డికి అకాడమీ బహుమతులు

హైదరాబాదు, నవంబరు 16

ఆధునిక తెలుగుసాహిత్యంలో ప్రతిసంవత్సరం వచ్చే నూతన రచనలలో ఎన్నుకోబడిన ఉత్తమమైన వాటికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రదానంచేసే బహుమతులు ఈ సంవత్సరానికి కథానికల సంపుటి "అత్తగారి కథలు" రచించిన శ్రీమతి భానుమతి రామకృష్ణకు కావ్యం "ఋతుచక్రం" రచించిన డా॥ సి. నారాయణరెడ్డికి లభించాయి. వీరికి వెయ్యి నూటపదహార్లు చొప్పున బహుమతి ఇస్తారు. నవలకు ఇచ్చే బహుమానం తరలో చేర్పికటించబడుతుంది.

నగర యోధులకు కార్పొరేషన్ సన్మానం

నవంబరు 22 సాయంత్రము నిజాం కళాశాల ఆవరణలో

హైదరాబాద్, నవం 16

హైదరాబాద్ పురపాలక సంఘం పరిధిలో ప్రథమంగా నగరానికి చెందిన సమర యోధులను సన్మానించి పురపాలక సంఘం నగరానికి గౌరవాన్ని సమకూర్చనున్నది. నవంబరు 22న సాయంత్రం 5-30 గం॥ లకు నిజాం కళాశాల ఆవరణలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సన్మానసభ జరుగుతుంది. ఈసమర యోధులను సైనిక శకటాలు, పోలీసు, యన్-సి-సి-హోంగార్డు, స్కౌటుదళాలు వెంట రాగా నగరంలో ఊరేగిస్తారు. ఈ ఊరేగింపు 22 నవంబర్ సాయంత్రం 4-30గంటలకు చార్మినార్ నుండి బయలుదేరి నిజాం కాలేజీకి చేరుకుంటుంది.

అయూబ్‌తో చర్చలకు సమ్మతమే, కాని కాశ్మీర్‌సుగూర్చి కాదు

లోకసభలో ప్రధాని శ్రీ శాస్త్రి వివరణ

పాకిస్తాన్‌ను దురాక్రమణదారని పేర్కొనజాలని భద్రతాసంఘం

అశక్తతపట్ల విచారప్రకటన

న్యూఢిల్లీ, నవం 16

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో తాను చర్చలు జరిపేందుకు రష్యా ప్రధాని కోసిగిన్ మహాద్భావ కృషి జరిపితే తన కామోదమేగాని చర్చలు మాత్రం కాశ్మీరును గురించి జరుపడం కుదరదని నేడు భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి లోకసభలో స్పష్టపరిచారు. కాశ్మీరు భారతాంతర్భాగమన్న పరిస్థితి నుండి ఏమాత్రం వైదొలగేదేదని శ్రీ శాస్త్రి ప్రకటించగా హర్షధ్వానాలు చెలరేగాయి.

విదేశాంగ వ్యవహారాల చర్చలో జోక్యం కల్పించిన ప్రధాని శ్రీ శాస్త్రి నేడు తావించిన ప్రకటనలో భద్రతాసంఘం పాకిస్తాన్‌ను దురాక్రమణదారుగా పేర్కొనజాలనందుకు విచార వ్యక్తపరిచి భద్రతాసంఘం అశక్తతవల్లనే యుద్ధ విరమణ ఉల్లంఘనలకు పాకిస్తాన్‌కు పోత్సాహం లభించిందన్నారు.

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేడు లోకసభలో 45 నిమిషాలపాటు ప్రసంగించారు. అయూబ్ ఖాన్‌తో ఇండో-పాకిస్థాన్ సాధారణ పరిస్థితుల అభివృద్ధిని గురించి చర్చించడానికి అవకాశేర్పడకపోయి నప్పటికీ రష్యా ప్రధాని అందుకు మహాద్భావ కృషి జరిపితే తాను కాదనబలుచుకోలేదని కాని ఈ స్నేహంకోసం కాశ్మీర్‌ను పంచివ్వాలంటే మాత్రం సుతరామూ అంగీకారము కాజాలదని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

తాను ప్రధానిత్వం స్వీకరించినప్పటి నుండి పొరుగు రాజ్యాలతో స్నేహసంబంధాల సాధనకే అధిక ప్రాధాన్యనని నిశాళం, బర్మా, నేపాల్ దేశాలతో తన స్నేహ కృషి ఆశించిన ఫలితాలు నిచ్చింది కాని పాకిస్తాన్‌పట్ల జరిపిన కృషియే వృథాఅయిందని శ్రీ శాస్త్రి అన్నారు- బహ్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శికి ఇచ్చిన లేఖలోని విధానం మండి భారత ప్రభుత్వం ఏమాత్రం వైదొలగ జాలదనీ అంటే సాయుధ పాకిస్తానీ దొరబాటుదార్లకు తిగి అవకాశ మిచ్చేట్టు ఏ స్థానాల నుండి ఉపసంహరించుకోడం అసంభవమన్న మాటేనని ప్రధాని శ్రీ శాస్త్రి పునరుద్ఘాటించారు. భద్రతాసంఘమే పాకిస్తాన్‌ను దురాక్రమణదారుగా పేర్కొన గలిగి ఉన్నట్లయితే కొన్ని సమస్యలు వాటంతట అవే వెను వెంటనే పరిష్కారమై పోయేవని ప్రధాని అన్నారు. ఘాజీ రంగంలో పాకిస్తాన్ అంతర్జాతీయ సరిహద్దుల్ని దాటి వచ్చినప్పుడు పల్లెత్తు మాట అనని కొన్ని స్నేహరాజ్యాలు భారతసేనలు లాహోర్ రంగములో ప్రవేశించడం ప్రారంభించినప్పుడు అనుసరించిన వైఖరి దురదృష్టకరం, విచారం, ఆశ్చర్యమూనని ప్రధాని ఖండించారు.

నిక్కం సరిహద్దుల్లో రెండు మూడు దినాల క్రితం శాల్పులు జరిపిన సంఘటనను పేర్కొని శ్రీ శాస్త్రి యిది దుష్పరిణామమనీ రెండు పాకిస్తానులు కలిసి భారతదేశముమీద దండెత్తినా ఎదుర్కొడానికి జాతి సంసిద్ధమై సుదృఢంగా నిలుచాల్సి ఉంటుందని హెచ్చరిక చేశారు. ఈ రెండుదేశాల ఘాతుకాలు ఎదుర్కొనేందుకు రక్షణ రంగంలోను, ఆర్థిక రంగంలోను, పారిశ్రామిక రంగములోను దేశాన్ని బలిష్ఠం చేయాలని ప్రధాని ఉద్బోధించారు.

రొడీషియా సమస్యంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించడాన్ని పేర్కొని ప్రధాని శ్రీ శాస్త్రి ఈచర్య మహాఘోరమనీ ఈ చర్యను భారత ప్రభుత్వము ఏమాత్రం గుర్తించబోదనీ రొడీషియాలోని ఆఫ్రికా మెజారిటీకి భారతదేశం మద్దతునివ్వగలదని సత్వరమే ఆఫ్రికనులు రొడీషియా పరిపాలకులు కాగలరని ఆశిస్తున్నానని అన్నారు.

భారతదేశము ఎదుర్కొనవలసి వస్తున్న క్లిష్టపరిస్థితిలో చిరస్మరణీయమైన సహాయము రష్యా అందజేసిందనీ ఇండియా-రష్యాల మధ్యగల సత్సంబంధాలు సమధికముగా అభివృద్ధి కాగలవనీకూడా ప్రధాని శ్రీ శాస్త్రి ప్రస్తావించారు. టిబెట్‌లో ప్రస్తుత పరిస్థితులపట్ల ప్రధాని విచారం వ్యక్తపరిచారు.

తన అమెరికా పర్యటనను గురించి పేర్కొని ప్రధాని శ్రీ శాస్త్రి ఆహ్వానం ఉన్నదని అయితే వీలును బట్టి వెళ్ళేందుకు నిర్ణయం గైకొనడం తనమీదనే ఆధారపడి ఉన్నదని అమెరికా అధ్యక్షుని వీలుకూడా పరిశీలించవలసి ఉంటుందనీ అన్నారు. తాను అమెరికా వెళితే అక్కడ తనను కొన్ని పరిష్కారాలకు ఒప్పించడం జరుగుతుందేమోనని కొందరు అనుమానిస్తున్నట్లు తెలుస్తున్నదనీ కాని భారత పార్లమెంటులో గైకొనబడిన విధానానికి విరుద్ధంగా తాను వెళ్లి పరిశీలనలకూ లోను కానని రాగ్దానము చేస్తున్నానని ప్రధాని స్పష్టపరిచారు.

విదేశాంగమంత్రి సర్దార్ స్వర్ణ సింగు రేపు రెండుదినాల చర్చకు జవాబిస్తారు.

కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణి పరిశీలకులకై అయ్యే ఖర్చు

భారత ప్రభుత్వం చెల్లించరాదని రాజ్యసభలో సభ్యుల వాదన

న్యూఢిల్లీ, నవం 16

పాకిస్తాన్ గత ఆగస్టు 5వ తేదీన భారతదేశంపై దురాక్రమణకు దిగినందున జమ్మూ-కాశ్మీర్‌లో పోరాట విరమణ రేఖవెంట నేడు సమితి పరిశీలకులకయ్యే ఖర్చును భారతదేశము భరించరాదనే ప్రతిపాదనను పరిశీలించుటకు నేడు రాజ్యసభలో విదేశవ్యవహారాల స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ అంగీకరించారు.

సమితి పరిశీలకులకై అయ్యేఖర్చును భారత ప్రభుత్వం ఇవ్వ నిరాకరించడానికిగల అడ్డేమిటని శ్రీ మురహరి, బి.ఎ. బోర్డియా అడిగారు. భారత ప్రభుత్వం ఏటా సమితి పరిశీలకులకై కోటలకు డాలర్లు చెల్లిస్తున్నది.

కాశ్మీర్ భారత అంతర్భాగము కావున ఇంకా ఈ అనవసర ఖర్చును ఎందుకు భరించాలని మణి అడిగారు.

ఇటీవల పోరాటంతర్వాత కొత్తగా పంపే పరిశీలకుల బృందానికయ్యే ఖర్చును భారత ప్రభుత్వం చెల్లించదని సమితి ప్రధాన కార్యదర్శికి తెలుపడమైందని శ్రీమతి మీనన్ వివరించారు-

ఇండియాకు ఆయుధ సామగ్రిని ఇస్తున్న దేశాలు

న్యూఢిల్లీ, నవం 16

భారతదేశానికి బ్రిటన్, యునైటెడ్ స్టేట్సు, కెనడా, స్విట్జర్‌ల్యాండ్, పశ్చిమ జర్మనీ దేశాలు ఆయుధాలు ముడుగుండు సామగ్రిని సరఫరా చేస్తున్నాయని ఇవి గత సెప్టెంబర్ నుండి వీని సరఫరాను శాశ్వాతికంగా ఆపివేసి ఎగుమతి లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాయని ఈ విధంగా తమకు ఇష్టంకాని దానిని ఆపివేయడానికి పూనుకున్నాయని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకముగా సమాధాన మిచ్చారు.

నెహ్రూ జయంతి సందర్భముగా రాష్ట్రపతి భవనంలో మండలి అధ్యక్షతన జరిగిన సమ్మేళనములో గవర్నరు శ్రీ పట్టంశానువిశ్వ ప్రసంగించినప్పుడు, శ్రీమతి పొన్నమ్మ శానువిశ్వ బహుమతులు పంచినప్పుడు తీసిన చిత్రాలు.

తూరు బెంగాల్ విముక్తికై ఐక్య ఉద్యమం

కలకత్తా, నవం 16

బెంగాలేతర అల్ప సంఖ్యాక వర్గపు పాలనుండి తూర్పుపాకిస్తాన్ ప్రజలు విముక్తమవడానికి ఐక్యఉద్యమాన్ని ప్రారంభించాలని తూర్పుబెంగాల్ స్వతంత్ర రేడియో పిలుపు ఇచ్చింది.

తూర్పుబెంగాల్ స్వాతంత్ర్యఉద్యమము పేర ఈ రేడియో చేసిన ప్రసారంలో తాము స్వేచ్ఛగా మనంపనంగా ఉండవచ్చని తూర్పు పాకిస్తాన్ ప్రజలు ఆశించి పాకిస్తాన్ విర్మాణానికి అంగీకరించారని కాని వారి ఆశలు అడియాసలై చేసినతప్పులకు ప్రతిఫలాన్ని అనుభవించవలసి వస్తున్నదని తెలుపబడింది. తూర్పు బెంగాల్‌ను స్వతంత్రం చేయాలని కాంక్షించే శక్తులం తా తీవ్రమై ఉద్యమాన్ని ప్రారంభించాలని అవసరమయితే అక్షరరాజ్య సమితికి గూడా తూర్పుపాకిస్తాన్ ప్రజల గోడును వినిపించాలనిగూడా ఈరేడియోలోరింది.

కేంద్రంచే భూగోళ సంస్కరణసంఘం ఏర్పాటు

ఉస్మానియా ప్రొఫెసర్ శ్రీ వి. శ్రీనివాసరావుకు సభ్యత్వం

హైదరాబాదు, నవం 16

దేశములోని భౌగోళిక విషయముల పరిశీలనకూ సూచనలకూ భౌగోళిక పరిశోధనలతో సహకారి చుట్టూ అంతర్జాతీయ సహకారముతో ఒక సత్ప సభ్య సంఘాన్ని ఏర్పాటుచేసేందుకు భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి నేడు అందిన ఒక వర్తమానంవల్ల తెలుస్తున్నది.

కలకత్తా విశ్వవిద్యాలయ భూగోళ శాస్త్రాచార్యుడు శ్రీ ఎస్. పి. చటర్జీ అధ్యక్షతన ఏర్పడనున్న ఈ సంఘానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యుడు వి. ఎల్. ఎన్. ప్రభాకరరావు ఒక సభ్యుడుగా నియమితులయ్యారు.

భూగోళ శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి సంబంధించిన అంతర్జాతీయ భౌగోళిక సంస్థకును ఇతర శాస్త్రాచరణ సంఘములకును ఈ కమిటీ సంధానకారిగా పనిచేస్తుంది.

ఈ సంఘములోని మిగతా ఐదుగురు సభ్యులు: బ్రిగేడియర్ గుర్బీర్ సింగ్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, ప్రొఫెసర్ జార్జికిరిక్ మరియు డా॥ ఆర్. లాహిరి ఢిల్లీ, కలకత్తా విశ్వవిద్యాలయాల భూగోళ శాస్త్రాచార్యులు, అలీగఢ్ విశ్వవిద్యాలయ చార్యుడు మహ్మద్ షఫి, వెనారస్ విశ్వవిద్యాలయాచార్యుడు ఆర్. ఎల్. సింగ్.

వచ్చే వారం నుండి 20 శాతం విద్యుత్ సరఫరాకోత

వివిధ రిజర్వాయర్‌లలో నీటి నిలువ తగ్గి విద్యుదుత్పత్తి తగ్గిపోతున్నదని శ్రీ జె. వి. నర్సింగరావు ప్రకటన

హైదరాబాద్, నవం 16

రాష్ట్రములో వచ్చే వారం నుండి విద్యుచ్ఛక్తి సరఫరాలో 20 శాతం కోతను ప్రవేశపెట్టనున్నట్టు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావు నేడు ప్రకటించారు. వర్షాభావంవల్ల హైడెల్ రిజర్వాయర్‌లలో అతి తక్కువగా నిలవనీరు వున్నందున విద్యుదుత్పత్తి తగ్గిపోయే సూచనలు కారణముగా ఈకోత తప్పదని ఆయన అన్నారు.

ఈకోత వచ్చే వారంలో ప్రకటించబడే తేదీ నుండి అమల్లోకి వస్తుంది. ప్రధానముగా ఈ కోతవల్ల పారిశ్రామిక వినియోగదారులు కొంత విద్యుచ్ఛక్తి కొరతను భరించవలసివస్తుంది.

విద్యుచ్ఛక్తి కోత వివరాలు

భారీ విద్యుద్యోగం అవసరముయ్యే పరిశ్రమలకు రోజూ సాయంత్రము 6 నుండి రాత్రి 10గంటల వరకు 20శాతం కోత వర్తిస్తుంది. వీధుల్లోని దీపాలు రెంటికి ఒకటి చొప్పున వెలిగించబడతాయి. రోడ్లపైన ఇంకా ఇతరత్రా ప్రకటనలకు, ఉత్సవాలకు ఉపయోగించే నియోన్ లైట్లను ఇతర దీపాలను నిషేధిస్తారు. ఏయిర్‌కండిషనింగ్ వున్నచోట్ల ఉదయము 6 నుండి 10 వరకు, సాయంత్రం 5 నుండి 8 వరకు విద్యుచ్ఛక్తి సరఫరా వుండదు తక్కువ మోతాదు విద్యుద్యోగం కావలసిన పారిశ్రామిక వ్యాపారసాయికవినియోగదారులకు అత్యధిక విద్యుచ్ఛక్తి వినియోగం ఉండే వేళల్లో విద్యుచ్ఛక్తిని సరఫరా చేయరు.

మారిన నిబంధనలననుసరించి కొత్త కనెక్షన్‌లకు, అదనపు సర్దుబాటులకు, ఇంటి అవసరాలకు, వ్యవసాయ లోడ్ లకుతప్ప సాయంత్రం 10 గంటలనుండి ఉదయం 6 గంటల వరకే విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుందని శ్రీ నర్సింగరావు వివరించారు.

ఏర్పడనున్న విద్యుచ్ఛక్తి కొరత

మార్కండ్‌లోని జంపుట్ రిజర్వాయర్‌లో, తుంగభద్ర రిజర్వాయర్‌లో ఏర్పడనున్న నీటి నిల్వలోటునుననుసరించి వరుసగా 157 మిలియన్‌ల కిలోవాట్ గంటలు, 50 మిలియన్‌ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తికొరత ఏర్పడుతుందని శ్రీ నరసింగరావు చెప్పారు.

ఇక రాష్ట్రానికి ఈనెల నుండి వచ్చే సంవత్సరం జూన్‌లోగా మొత్తం 1100 మిలియన్ కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి అవసరముంటుంది. అయితేనేమి 900 కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తిని మాత్రమే ఉత్పత్తి చేయగల్గుతాము. ఆ విధముగా 200 మిలియన్‌ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడుతుందని శ్రీ జె వి నర్సింగరావు వివరించారు.

వినియోగ దారుల వివరాలు

ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తము విద్యుచ్ఛక్తియందు 60 శాతం విద్యుత్తును పారిశ్రామిక వినియోగదారులు ఉపయోగించుకుంటున్నారు మిగతా విద్యుచ్ఛక్తిలో వ్యవసాయదారులు 15 శాతం, ఇంటి అవసరాలకు 8 శాతం, వీధి దీపాలకు 2 శాతం, ఇతరమయిన వాటికి 14 శాతం ఖర్చవుతున్నది.

ఈ విద్యుచ్ఛక్తి కోతవల్ల రైల్వేలు, అనుప్రయుక్తులు, నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి ప్రసారకులు, ముఖ్యమైన సరకుల రవాణా, టెలిఫోన్ రేడియో కేంద్రాలు ఏవిధంగా ఇబ్బందికి లోనుకావని లోర్డు వైర్మన్ హామీ ఇచ్చారు.

ప్రతిమానము రిజర్వాయర్‌లలోకి వస్తున్న నీటిదృష్ట్యా ఉత్పత్తవుతున్న విద్యుచ్ఛక్తిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటామని ఆయన అన్నారు తప్పని సరి కాబట్టి ఈ కోత తప్పదముకోలేదని వినియోగదారులందరు సాధ్యమయినంత తక్కువగా విద్యుచ్ఛక్తిని వాడుకొని విద్యుచ్ఛక్తి పొదుపుచేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

భువనగిరిలో కొట్లాట

ఒకరికి కత్తిపోట్లు

(మా. వి.)

భువనగిరి, నవం 16

భువనగిరిలోను పరిసరాలందు గత నాల్గు దినాలుగా అసాంఘిక శక్తుల విజృంభణవల్ల తగాదాలు హెచ్చుతున్నట్లు తెలియవస్తున్నది.

నిన్న ఉదయం కాశీసాబు కంటెలో భువనగిరి మున్సిపల్ అధ్యక్షుని కుమారునికి కాశీసాబుకుమారునికీఘర్షణసంభవించి మున్సిపల్ అధ్యక్షుని కుమారునికి కత్తిపోట్లు తగిలాయి. అతనిని హైదరాబాదుకు చికిత్సకు కొంపోయారు. రెండోవ్యక్తికి కూడా ముఖముపై బలమైన గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

శ్రీమతి సుందర్ బహన్ నేత్రదానంవల్ల ఇద్దరికి దృష్టి ప్రదానం

నేత్ర దానం నిమిత్తం సరోజినీ దేవి అనుపతి కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, నవం 16

శ్రీమతి సుందర్ బహన్ అను నామె 70 వ ఏట మృతిచెందిన తరువాత దానం చేయబడిన కనుగుడ్లను ఇటీవల ప్రభుత్వ సరోజినీ దేవి నేత్రాసుపత్రిలో ఇద్దరు వ్యక్తులకు విజయవంతముగా అమర్చారు.

వరంగల్ జిల్లాలోని ఆకునూరుకు చెందిన 12 ఏళ్ళ పిల్లవాడు మధాకర్‌కు, రాజమండ్రికి చెందిన 88 ఏళ్ళ వృద్ధుడు శ్రీ సూర్యనారాయణరెడ్డికి ఆ రెండు కళ్ళకు ఆపరేషన్ ద్వారా అమర్చి దృష్టిని ప్రసాదించారు.

సరోజినీ దేవి అనుపతి సలహాసంఘం శ్రీమతి సుందర్ బహన్ దాతృత్వాన్ని ప్రశంసించింది.

శ్రీమతి సుందర్ బహన్ దాతృత్వాన్ని ఇతరులు కూడా ఆదర్శంగా తీసుకొని మృతి తర్వాత కనుగుడ్లను దానంచేయడానికి వాగ్దానంచేసేందుకు ముందంజవేసి దుర్దృష్టవంతులయిన గుడ్డివారికి మళ్ళీ చూపును ప్రసాదించేందుకు అవకాశమివ్వాలని తమకిటీ విజ్ఞప్తి చేసింది. స్వర్గీయ శ్రీమతి సుందర్ బహన్ కుమారుడు శ్రీ ధీరజ్ లాల్ యల్. సంఘికి కూడా కమిటీ కృతజ్ఞతలు తెలియచేసింది.

చైనా వారిచే భారత సైనికుని హత్య

18 వ తేదీనాటి సంఘటనలోని శవం లభ్యం

న్యూఢిల్లీ, నవం 16

యాక్‌లా ప్రాంతములో భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చి నవంబరు 18 న చైనా సైనికులు జరిపిన కాల్పులు జరిపిన సంఘటనలో చనిపోయిన భారత సైనికుని శవము నేడు దొరికింది. ఆ శవం మీద రెండు బుల్లెట్ గాయాలు, బాయినెట్‌తో పొడిచిన గుర్తులు ఉన్నాయి- బాగా గాయపడిన ఆ సైనికుని కొంపోయి బాయినెట్లతో పొడిచి చైనా వారు చంపివేసి నేడు చీటిలో తెచ్చి పడవేసి పోయారని భావించబడుతున్నది-

జకార్తా, నవం 16

అక్టోబర్ 1 నాటి తిరుగుబాటు దారులతో సంబంధముగల అంతర్జాతీయ వార్తాసంస్థ సభ్యులు 58 గురు ఇప్పటికి నిర్బంధింపబడినవారని విశ్వసనీయముగా తెలుస్తున్నది.

1500 తులాల బంగారం స్వాధీనం

కలకత్తా, నవం 16

గతరాత్రి ఇక్కడికి వచ్చిన ఒక విమాన ప్రయాణికుని నుండి రు 2 లక్షలు విలువచేసే 15 వందల తులాల బంగారాన్ని డమ్‌డమ్ విమానాశ్రయములో స్వాధీనపరచుకున్నారు. ఒక ప్రయాణికుని జాకెట్‌లో ఈ బంగారం కైలు పడింది.

పాక్ రాడార్ కేంద్రాన్ని ధ్వంసం చేసిన జస్‌బీర్ సింగ్

బహుమతి నివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చ్యవన్

ఇది చాలా సాహసోపేతమైన పని. పశ్చిమ పాకిస్తాన్‌లోని ఈ రాడార్ కేంద్రాన్ని కూడ మరి విమాన విధ్వంసక శతఘ్నులు విప్పుకొని గోళ్ళుతున్నాయి. ధ్వంసం చేయక ధ్వంసం చేశాడు జస్‌బీర్ సింగ్ అని చ్యవన్ సూచించారు. ఇంతకాలం ఇతని పాడ తెలియరాలేదని అతను ప్రదర్శించిన ఉత్సాహం ప్రభుత్వం బహుమతి ప్రకటించడ వల్ల అతనికి ఏమైనా నష్టం కలుగవచ్చని తాం అగడమైనదని ఇవ్వకుండాతను దేశానికి ప్రాణాలొడ్డినట్టుల స్పష్టమైనదని తెలిపారు చ్యవన్.

పెట్టెర్ 7వ తేదీ గుజరాత్ బాలలోని పాకిస్తాన్ రాడార్ కేంద్రాన్ని ధ్వంసం చేసి వీర స్వర్గం చెందిన స్క్వాడ్రన్ లీడర్ జస్‌బీర్ సింగ్‌కు బహుమతి ఇవ్వడానికి ఎయిర్ హెడ్ క్వార్టర్స్ ఆలోచిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు లోకసభలో ఎం పి. భార్గవా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

గద్వాల్-ఆలంపూర్లలో ప్రవర్షాభావంవల్ల రైతుల ఇక్కట్లు

వివిధ సహాయతా చర్యలకై ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

హైదరాబాదు, నవం 16

మహబూబ్ నగర్ జిల్లాలోని గద్వాల్, ఆలంపూర్ తాలూకాలలో పంటలు తీవ్రంగా దెబ్బతినడంవల్ల ఆ ప్రాంతాలలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి గత ఆదివారంనాడు గద్వాల ప్రముఖ రైతులు గద్వాలలో ఒక సమావేశం జరిపారు. ఈ సమావేశానికి శ్రీ పాగపుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

వర్షాభావంవల్ల ఖరీఫ్-రాబీపంటలు దెబ్బతిని ఫలసాయం ఏదీ చేతికందకపోయినందుకు ఈ సమావేశంలో రైతులు తీవ్రఆందోళన వెలిబుచ్చారు. 1958నాటికంటే ఈ సంవత్సరం పరిస్థితి మరింతమించిందని, బలవంతంగా వసూలుచేయబడుతున్న తక్కావీలన్నలను, ఇంకాఇతర వసూళ్ళను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని, అప్పుల వసూళ్ళకోసం రైతుల ఆస్తులను జప్తు చేయడం వగైరా అపివేసి రైతును ఆదుకోవాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఆర్.డి.యస్ ప్రాజెక్టు నుండి నీటి సరఫరా వర్షకాలాల్లో జరుగగలదని ప్రభుత్వం ఈప్రాంతం రైతులపై తెలివిగల్గిన భావ్యసేకరణను ప్రకటించింది. అయితే ఈసంవత్సరం వానలులేకపోవడంవల్ల ప్రాజెక్టునుండి నీరు సరఫరా కాలేదని, ఈలోటుకృష్ణా తెలివసూలును పరిస్థితుల కనుగుణంగా మార్చాలని ఈసమావేశం తమ విజ్ఞప్తి తీర్మానంలో వివరించింది.

ఈసమావేశంలో మరికొన్ని అంశాలను కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రెండో-పంటకు రాబోలిండ ప్రాజెక్టునుండి నీటిని సరఫరా చేయాలని, రైతులు చెల్లించవలసిన అప్పు వాయిదాలపై విధించిన జరిమానాలను రద్దుచేయాలని, అప్పులలో 25 శాతం వెంటనే పన్నిడీలుగా ప్రభుత్వం ప్రకటించాలని రైతులు కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లోని నాలిజెన్కులు, వనితా మహా విద్యాలయాల విద్యార్థులకు ఎగ్జిబిషన్ సొసైటీ కంట్రీ సర్వ పతకాలను 14వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పంచినప్పుడు ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు హోంమంత్రి మీరహ్మదలీఖాన్‌తోపాటు తీయబడిన గ్రూప్ ఫొటో.

Go For Statesman
FOUNTAIN PEN INKS
MANUFACTURERS
INK INDUSTRIAL COOP. WORK CENTRE
1/NEW BHOIGUDA Phone:72517 SECUNDERABAD

భాద్రపద విశ్వావసు సంవత్సరం
కార్తీక కృష్ణ నవమి
సా 4-19 పూర్వ ఫల్గుని తె 4-33
వర 1-23 మొ: 2-54 వరకు
(శాలివాహనశకము: 28-8-1887)
17-11-1965 బుధవారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

17 నవంబరు 1965 బుధవారం

నెహ్రూ విధానాలే మనకు శరణ్యము

—o—

మొన్న నవంబరు 14 వ తేదీన, జవహర్‌లాల్ నెహ్రూ డెబ్బది యారవ జన్మదినోత్సవము సందర్భాన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశములో మాట్లాడుచు నెహ్రూ విధానాలే మనకు శరణ్యమని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రపంచానికి స్పష్టపరచినారు. జవహర్ లాల్ నెహ్రూ స్వర్గీయులైన తరువాత గడచిన పంథొమ్మిది నెలలకాలములో కొన్ని వర్గాలు ఉద్దేశ్య పూర్వకముగా చేయుచున్న ప్రచారాల దృష్ట్యా ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశములో నెహ్రూ విధానాల యందు దృఢ విశ్వాసాన్ని, వాటిని అమలు చేయడానికి చేసిన నిశ్చయాన్ని పునరుద్ఘాటించడము సమంజసముగా నున్నది. భారతదేశములోని కోటాను కోట ప్రజలకు జవహర్‌లాల్ నెహ్రూ విధానాలలో ప్రగాఢమైన, అకుంఠితమైన విశ్వాసమున్నది; యీ విశ్వాసాన్ని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి తమ మాటలలో పునర్ధ్వనింప చేయడము సంతోషకరము. ఇక యిప్పుడైనా కొన్ని వర్గాలు కావలెనని చేయుచున్న ప్రచారము నిలచిపోవడము మంచిది.

జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించి అమలు జరిపిన ఆర్థిక విధానాలను తమ ప్రభుత్వము అక్షరాలా, చిత్తశుద్ధితో అనుసరించగలదని తెలుపుచు మన దేశము లో గుత్తాధిపత్యాలకు తావులేదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రకటించినారు. శ్రీ జవహర్ లాల్ నెహ్రూ తమ యావజ్జీవిత కాలము అన్ని రకాల గుత్తాధిపత్యాలకు వ్యతిరేకముగా తీవ్రమైన కృషి జరిపినారు. శ్రీ జవహర్ లాల్ విధానాలకు, కార్యక్రమాలకు వారసులుగా అధికారాన్ని స్వీకరించిన శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి గుత్తాధిపత్యాలను గట్టిగా వ్యతిరేకించడము హర్షణీయము. కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతము కాకుండా చూడడానికి పబ్లిక్ రంగము పెద్దదిగా నుండవలెనని శ్రీ శాస్త్రి వివరించినారు. దేశ శ్రేయస్సు కొరకు, ప్రజాసామ్య సాంప్రదాయాల పరిరక్షణ కొరకు ఆర్థిక గుత్తాధిపత్యాన్నే కాకుండా రాజకీయ గుత్తాధిపత్యాన్ని గూడా నివారించడము చాల అవసరము; యీ విషయాన్ని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి సత్వరముగా, జాగ్రత్తగా గమనించవలసియున్నది.

నెహ్రూ ఆర్థిక విధానాలలో దృఢ విశ్వాసాన్ని ప్రకటించుచు శ్రీ శాస్త్రి ప్రణాళికా విధానాన్ని గూడా సమర్థించినారు; వెనుకబడిన దేశాలకు; ప్రత్యేకించి భారత దేశానికి ప్రణాళికా విధానము అత్యవసరమని ప్రధాన మంత్రి స్పష్టము చేసినారు; స్వతంత్ర పార్టీవంటి పాటికి నచ్చకపోయినప్పటికిని యిది స్ఫటికము వలె స్పష్టమైన విషయము. ఆసియాలో, ఆఫ్రికాలో స్వాతంత్ర్యపు ఆశాజ్యోతిని వెలిగించి నెహ్రూకు, భారతదేశానికి ప్రపంచములో అత్యున్నతమైన అగ్రస్థానాన్ని సంపాదించిన అలీన విధానము, లౌకిక విధానము, శాంతియుత సహజీవన విధానాలపట్ల గూడా ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి సంపూర్ణమైన విశ్వాసాన్ని ప్రకటించి వాటిని అక్షరాలా అమలు జరుపగలమని విశదపరచినారు. ఇప్పటి వరకు శ్రీ నెహ్రూ విధానాలు భారతదేశానికి అత్యంతమైన ప్రయోజనాన్ని సాధించినవనియు, యిక ముందు గూడా యివే విధానాలు మనకు శరణ్యమని యిటీవల క్రియాత్మకముగా నిరూపితమైనవి. ఈ అనుభవ పాఠాన్ని సభాముఖముగా గుర్తించి శ్రీ శాస్త్రి జవహర్‌లాల్ విధానాలపట్ల విశ్వాసాన్ని వెల్లడి చేయడము యెంతో వివేకవంతమైన విషయం.

కొరత దేశాలకు అమెరికన్ ఆహారధాన్యం సరఫరా

మున్ముందు తగ్గించే సూచనలు

వాషింగ్టన్, నవం 16

అభివృద్ధి పొందుతున్న దేశాలకు యునైటెడ్‌స్టేట్సు ఆహార ధాన్యాల సరఫరాను తగ్గించవచ్చని యు.ఎస్. అధికారులు సూచిస్తున్నారు.

యు.ఎస్. వ్యవసాయశాఖ కార్యదర్శి ఆర్విల్ ఫ్రీమన్ నిన్న రైతుల సమావేశంలో మాట్లాడుతూ 1970 వరకు యునైటెడ్ స్టేట్స్‌లో ఆహార ధాన్యాల మిగులు ఉండక పోవచ్చన్నారు.

ఆహార ధాన్యాల కొరతగల దేశాలు తమకు పరిపోయేంత ధాన్యాన్ని పండించుకొనడానికి కృషిచేయాలని ప్రపంచ రాజ్యాల ఆహార అవసరాల అధికభాగం యునైటెడ్ స్టేట్సు పూర్తి చేయాలని ఆశించడము తగదని ఈ సమావేశంలోమాట్లాడిన యు.ఎస్. విదేశ వ్యవసాయ సర్వీసు అడ్మినిస్ట్రేటర్ రేమాండ్ ఎస్ అన్నారు. ....

ఆర్. టి. సి. లో తాత్కాలిక ఉద్యోగాలు రద్దు

హైదరాబాద్, నవంబరు 16

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ వారు ఇక మీదట ఏ ఉద్యోగినికూడా తాత్కాలికంగా నియమించరని, ప్రతి ఉద్యోగి కూడా శాశ్వతంగానో లేక అప్రెంటిస్‌గానో నియమింపబడతారని రోడ్ రవాణా సంస్థ చైర్మన్ శ్రీ వి-వి-రాజు విన్నవి దినము ఎంయస్-యస్-పతిశా విలేకరులకు వెల్లడిచేశారు.

అప్రెంటిస్‌లుగా నియమింపబడు వారికి శిక్షణ ఇవ్వబడునని వారికి ఉద్యోగమివ్వబడువరకు కొంత కనీసవేతన మివ్వబడునని ఆయన అన్నారు. .....

విద్యావతి తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, నవం 16

మిథిల నివాసి, 14 వ శతాబ్దానికి చెందిన మహాకవి, విద్యావతి గౌర భార్గవ, తంతి, తపాలాశాఖ, నవంబర్ 17న ప్రత్యేక తపాలా బిళ్ళ మొక్కదాన్ని విడుదల చేస్తున్నది. తపాలా బిళ్ళ విలువ 15 పైసలు. ఇదిముదురు గోధుమ రంగులో వుంటుంది.

ఉత్పత్తిదార్ల నుండి ధాన్య సేకరణ

కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఆదేశమిస్తుందని

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 16

నేరుగా ఉత్పత్తిదార్ల నుండే ఆహారధాన్యాల కొనుగుని ఆహార కార్పొరేషన్‌కు ప్రభుత్వము చెప్పదలుస్తున్నదని నేడు లోకసభలో ఆహార వ్యవసాయ మంత్రి సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో మిల్లర్లవద్ద బియ్యము నిల్వలు ఉన్నాయని ఆహార కార్పొరేషన్ వారిని కొనడము లేదని ఎన్. టి రంగా అడిగారు. ప్రస్తుతము మిల్లర్లవద్దనే కార్పొరేషన్ ఆహార ధాన్యాల కొంటున్నదని ఇంకా ఏ మిల్లర్లవద్దనైనా బియ్యాలు ఉంటే వారిని కొనమని కార్పొరేషన్‌కు ఆదేశాలివ్వ బడుతాయని సుబ్రహ్మణ్యం తెలిపారు.

.....

రొడీషియా శ్వేత ప్రభుత్వానికి యు.ఎస్. మద్దతు

సోవియట్ ప్రభుత్వ ఆరోపణ

మాస్కో, నవం 16

రొడీషియా ఏక పక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొనడాన్ని బ్రిటన్ యునైటెడ్ స్టేట్సులు రహస్యంగా ప్రోత్సహించాయని క్రెమిలిన్ నేడు ఆరోపించింది.

వాటో రాజ్యాలు ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ మద్దతులేకుండా రొడీషియాలోని అల్ప సంఖ్యాక శ్వేత ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని ఉండేదికాదని సోవియట్ ప్రభుత్వం చేసిన ప్రకటనను టాస్ వార్తా సంస్థ విడుదల చేసింది. ఆఫ్రికన్ ప్రజలకు వ్యతిరేకంగా జరిగిన ఈ ద్రోహం కార్యకలలనుండి బ్రిటన్ ఎప్పుడు తప్పుకొన జాలదని ఈ ప్రకటనలో కలదు.

పి.ఎల్. 480 సరఫరాలపై లోకసభలో రభస

మన వ్యవసాయ ప్రణాళికల ఇతరులకు సమర్పించడం సిగ్గుచేటుకాదా? అని ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 16

పి.ఎల్. 480 ఒప్పందంపై ఆహార పదార్థాన్ని మానుకొనేందుకై ఏవిధముగా ప్రయత్నించదలచేది వివరించేందుకై బ్రాహ్మణ ప్రణాళికలోచేర్చే వ్యవసాయ పథకాల వివరాలను యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వానికి భారత ప్రభుత్వము అందించినదని నేడు లోకసభలో కేంద్రవ్యవసాయ ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలిపారు.

ఒక విదేశీ ప్రభుత్వానికి మన వ్యవసాయ పథకాల అందచేయడము ఎంత వరకు సబబుఅని ఇద్దరు/పతిపక్షసభ్యులు రామదేవన్ వాయర్ శ్రీ శాంతన్ అడిగారు. ఈ విధంగా చేయడం ప్రభుత్వానికి పరువుమాలిన పనికాదా? అని రామదేవవాయర్ ప్రశ్నించాడు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇందులో సిగ్గుపడవలసినదేమీలేదని నిరంతరంగా ఇతర దేశాల ఆహారధాన్యాల సరఫరా చేయమని కోరడమే అప్రతిష్ఠాకరమని మన ఆహారోత్పత్తిని పెంచుకొనడానికి ఇతర దేశాల సహాయాన్ని స్వీకరించడములో తప్పులేదన్నారు. ఉత్పత్తి కార్యక్రమాలకు సంబంధించినంతవరకు అది పూర్తిగా సాంకేతిక అంశాలని ప్రపంచపు ఏభాగంలోని సాంకేతికజ్ఞుల కోరినా వారితో ఈ అంశాల చర్చించడములో దోషంలేదన్నారు సుబ్రహ్మణ్యం.

యునైటెడ్ స్టేట్సు పి ఎల్ 480 కింద చేసే ధాన్యంరవాణా రాజకీయ ఒత్తిడి వేయజాలకయి ఎంతవరకు వాడుతున్నదనే అంశముపై లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో 20 నిమిషాలు వినియోగించబడింది.

శ్రీ సుబ్రహ్మణ్యం యు.ఎస్. ప్రభుత్వము ఆహార ధాన్యాల సరఫరాను రాజకీయంగా ఒత్తిడివేయజాలకయి వినియోగించడం లేదని బదులిచ్చారు. మనము బ్రాహ్మణ ప్రణాళికాంతానికి ఆహారరంగంలో స్వయం సమృద్ధతను సాధింపప్రయత్నిస్తున్నామన్నారు.

పంజాబ్-రాజస్థాన్ సరిహద్దులో పాక్ సైన్యం

రాజ్యసభలో రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవం 16

పంజాబ్-రాజస్థాన్ సరిహద్దులలో దాదాపు పాకిస్తాన్ రెగ్యులర్ సైన్యం మంజా ఉంచబడినదని ఇది శాశ్వత శిక్షణ ఇచ్చి క్రమబద్ధం కాని సైనికులనూడా ఈ సరిహద్దులో పాకిస్తాన్ ఉంచుతున్నదని నేడు రాజ్యసభలో రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ తెలిపారు.

బి. కె. గుప్తాజీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణమంత్రి చ్యవన్ భారత ప్రభుత్వం పాక్ సైనిక సంచలనాన్ని ఈ సరిహద్దులో గమనిస్తూనే వున్నదని అన్నారు.

కండక్టర్లకు, డిపో గుమాస్తాలకు శిక్షణ

శ్రీ వి.వి. రాజుచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, నవంబరు 16

రాష్ట్రరోడ్ రవాణాసంస్థ చైర్మన్ శ్రీ వి.వి. రాజు నిన్నటి దినము దిల్‌సుఖనగర్‌లో కండక్టర్లకు, డిపో గుమాస్తాలకు శిక్షణనిచ్చు నిమిత్తము పర్యాటుచేయబడ్డ శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కేంద్రములో అప్రెంటిస్ కండక్టర్లు గుమాస్తాలకు వారి వారి విధులలో శర్వీదుఇవ్వబడును. ఈసంస్థలో అందరికంటే కష్టమైన విధులను నిర్వహించువాడు కండక్టరని శ్రీ పట్టి ఈ సంస్థ గౌరవమర్యాదలు వీరి నడవడికపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. కండక్టర్లుగా పనిచేయువారు ప్రవర్తనంలో ఆదర్శనిలికిదూరులు కావాలి, ప్రయాణీకులతోమర్యాదగా నడుచుకోవాలని, వారికి సహాయము చేయుటకు సంసిద్ధులుగా ఉండాలి అని ఆయన వ్యక్తపరిచారు.

ప్రజలదృష్టిలోకండక్టరు విషయమై పరభిప్రాయము లేదు. కాబట్టి కండక్టర్లు ప్రజలలో తమదురభిప్రాయాన్ని తొలగించుటకు తగు కృషిచేయ్యాలని ఆయన ప్రబోధించారు.

వారానికి రెండు కిలోల రేషన్

లోకసభలో ఆహార ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 16

రట్టబద్ధమైన రేషనుపద్ధతి అన్ని స్థలాలలో పెద్దవారికి వారానికి రెండు కిలోలరేషన్ ఇవ్వాలని నిర్ణయింపబడినదని ఆహార ఉపమంత్రి డి.ఆర్. చ్యవన్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఇప్పటివరకు కలకత్తా, మద్రాసు, కోయంబత్తూరులలో రట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టబడింది. కలకత్తాలో పెద్దలకు వారానికి1900 గ్రాములు మద్రాస్, కోయంబత్తూరులలో 2 వేల గ్రాములు ఇవ్వబడుతున్నాయి.

1100 గ్రాములకు పైగా బంగారంమదుపు

న్యూఢిల్లీ, నవంబరు 16

ఈనెల 13వ తేదీ శనివారం సాయంత్రము 1,117 గ్రాముల బంగారము జాతీయ రక్షణ బంగారం బాండ్లలో మదుపుపెట్టడం జరిగింది. 1966లో తిరిగి ఇచ్చే జాతీయ రక్షణఋణం కింద రూ 6.58కోట్లు, 1972లో తిరిగిఇచ్చే జాతీయరక్షణ ఋణం కింద రూ 4.91 కోట్లు సేరించారు.

దేశరక్షణకుపయోగపడేపునాదులు నెహ్రూ కృషి

నెహ్రూ వస్తుతః శాంతిప్రియుడే ఐనా, దేశరక్షణకు సంబంధించిన విషయాలలో ఆయనకు నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. 1950 ఫిబ్రవరినెలలో పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఇలా అన్నారు: ఆత్మరక్షణార్థం యుద్ధం చేయవలసి వస్తే, అందుకు నేను సుముఖుడనే కాని దురాక్రమణ దృక్పథంతో యుద్ధ సన్నాహాలు చేసుకోవడం నాకిష్టంలేదు. నా తరపున, నా ప్రభుత్వము తరపున ఈ విషయాన్ని సుస్పష్టం చేయగోరుతున్నాను".

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో, బాధ్యతాయుతమైన ఏ ప్రభుత్వమూ ప్రథమశ్రేణి సైనికదళాన్ని మనుకూర్చుకునే విషయమై నిర్లక్ష్యం చేయజాలదన్న అంశం ఆయనకు పూర్తిగా తెలుసు. భారత ప్రధాన మంత్రిగా, రక్షణ మంత్రిత్వ శాఖపై అప్పుడప్పుడు ఆధ్యక్షంవహిస్తూ దేశరక్షణ విధానాన్ని రూపొందించడంలో ఆయనవపసంప్రదాయాలను సృష్టించారు. దేశరక్షణకు పటిష్టమైన పునాదులు వేశారు.

స్వాతంత్ర్యావతరణక పూర్వం భారతసైనికదళం పరాయి పాలక వ్యవస్థలో ప్రధానాంగముగా వుండేది. ఆ రోజులలో సామాన్య ప్రజలకూ, సాయుధదళాలకూ ఎట్టి సంబంధమూ వుండేదికాదు. నెహ్రూ అధికారములోకి రాగానే ఈ పరిస్థితిని పరిష్కరించారు. శాంతి కాలంలో నేమి, యుద్ధకాలములోనేమి, సైనికదళాన్ని ప్రజల సాయుధ దళముగా రూపొందించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన రెండేళ్ళ తరువాత, 1949 డిసెంబరు 3వతేదీన సాయుధ దళ సిబ్బందినీ, వారి కుటుంబాలనూ ఉద్దేశించి ప్రసంగిస్తూ మనమంతా ఉమ్మడి లక్ష్య సాధనకు కృషిచేసే వారమే నని, ప్రజాస్వామిక వ్యవస్థకు అనుగుణముగా వ్యవహరించడం తెలుసుకోవాలని నెహ్రూ ఉద్బోధించారు. ఈనాడు దేశ సరిహద్దులను సంరక్షించుకోవడంలో నేమి, కరువు కాటకాలు, వరదలు, మొదలైన ప్రాకృతిక దుర్ఘటనలు సంభవించినపుడు ప్రజలకు సహాయాన్నందజేయడములో నేమి భారత సైనిక దళం, భారత ప్రజా వాహిని అంతర్భాగంగా వుండడం పే అందుకు ఆధునిక నెహ్రూదే.

క్రియాశీలమైన ఆయన అలీన విధానం మన సాయుధ దళాలకు ఎంతో పేరు ప్రతిష్ఠలను తెచ్చిపెట్టింది. అవిధానం ఫలితంగా భారత సైనికదళం విధులు విస్తృతమయ్యాయికూడా. బహుశా చరిత్రలోనే తొలిసారిగా మనసైనిక దళానికి దూర దేశాలలో శాంతి రక్షణ బాధ్యత అప్పగించబడింది. 1953 జూలైలో కొరియాలో యుద్ధ విరమణ సంధిపత్రంపై సంతకాలు జరిగిన అనంతరం, ఉభయ పక్షాలూ ఐదుగురుసభ్యులుగల తటస్థరాజ్యాల పర్యవేక్షక సంఘం అధ్యక్షపదవిని స్వీకరిం చవలసిందని భారతదేశాన్ని కోరాయి. అంతేకాదు, స్వదేశానికి మరలి పోవడానికి ఇష్టపడని దాదాపు 23వేల యుద్ధఖైదీల వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు ఒక దళాన్ని పంపవలసిందని కూడా భారతదేశాన్ని కోరారు.

అది చాలా చిక్కులతో కూడిన వ్యవహారం. ఉభయపక్షాలూ భారత దేశంపై అంత నమ్మకాన్ని వుంచాయి. ఆ బాధ్యతను నిర్వర్తించడంలో భారతీయ దళాలు నిష్పాక్షికంగా వ్యవహరించి వుండకపోతే ప్రపంచ రాజకీయ రంగములో ఒక నూతన ధోరణికి వ్యక్తిజరిగి వుండేదికాని ఉత్తేజకరమయిన నెహ్రూమార్గదర్శకత్వం ధర్మమా అని, భవిష్యత్తులో భారత సైనిక దళాలు వహించవలసి వచ్చే నూతన రాజీపాత్రకు అది నాంది పలికింది.

దేశరక్షణ అభివృద్ధి కృషి

దేశరక్షణ పటిమను పెంపొందించేందుకు నెహ్రూ అదినుంచీ కృషి సాగించ వలసి వచ్చింది. పటిష్టమైన ఆర్థిక వ్యవస్థవుండి అవసరమైన సరుకులన్నీ సరఫరాచేస్తూ వుంటే తప్ప యుద్ధ రంగములో సాయుధ దళాలు చివరి రాజాపోట్లాడి విజయం సాధించ లేవన్న విషయం ఆయనకు తెలుసు. 1950 డిసెంబరు 7వ తేదీన పార్లమెంటులో విదేశ వ్యవహారాలపై చర్చకు సమాధానమిస్తూ ఆయనిలా ప్రకటించారు. "ఏ ప్రభుత్వమూ దేశ రక్షణను నిర్లక్ష్యం చేయజాలదు. రక్షణ యంత్రాంగాన్ని బలహీనపడనివ్వజాలదు. ప్రతిప్రభుత్వమూ దేశరక్షణకు ప్రథమ ప్రాధాన్యమివ్వవలసిందే".

పారిశ్రామికాభ్యుదయం

ఆర్థిక వ్యవస్థ పటిష్టమయి దేశం సిరిసంపదలతో తులతూగేటట్లు చేసేందుకు పారిశ్రామిక రక్షణ రంగాలలో అనేకప్రాతిపదిక పరిశ్రమలను, సాంకేతిక పరిశోధనా సంస్థలనూ నెలకొల్పేందుకు నెహ్రూ ఎంతో పాటుపడ్డారు. కాగా అభివృద్ధిచెందిన దేశాల సహకారంతో అతి స్వల్పకాలంలో అత్యంత ఆధునిక మయిన భారీ ఉక్కుకర్మాగారాలు దేశములో నెలకొల్పబడ్డాయంటే అందుకు నెహ్రూ అవిరళకృషే కారణం. చమురుగనుల అన్వేషణ రంగంలో కూడా మనమైన కృషి సాగింది. ఆధునిక భారతావనిలో నవ దేవాలయాలుగా విలసిలుతున్న బహుళార్థ సాధక భారీ ప్రాజెక్టులు. బంజరు నేలలను సస్య శ్యామలంగా మార్చాయి. అనాదిగా దీపసౌకర్యం లేకుండా వున్న ప్రాంతాలకు విద్యుద్దీప సౌకర్యాన్ని కల్పించాయి. వివిధ వైజ్ఞానిక రంగాలలో ప్రగతిని సాధించేందుకు దేశవ్యాప్తంగా రకరకాల పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి. ఇక అణుశక్తి సంస్థకు నెహ్రూయే అధ్యక్షులుగా వుండేవారు. ఆ సంస్థ సాగించిన కృషీ, సాధించిన విజయాలూ మన దేశానికి గర్వకారణం. జగత్ప్రసిద్ధ విజ్ఞానులు కూడా ఈ సంస్థ కృషిని కొనియాడారు.

ఆయుధ కర్మాగారాలు

1947 నాటికి భారత దేశములో దాదాపు 5 కోట్ల రూపాయల విలువైన రక్షణ సామగ్రులు ఉత్పత్తి అయ్యేవి. చైనా దురాక్రమణజరిపే నాటికి ఆ ఉత్పత్తి విలువ 41.88 కోట్లకు పెరిగింది. 1964 మే నెలలో నెహ్రూ అస్తమించేనాటికి ఒక్క ఆయుధ కర్మాగారాలలోనే రు. 111.64 కోట్ల విలువైన రక్షణ సామగ్రులు ఉత్పత్తయ్యేవి. వీటికితోడు రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యం క్రింద పనిచేస్తున్న సుమారు ఆరు పబ్లికు రంగం సంస్థలలో 30కోట్ల రూపాయల విలువైన రక్షణ సామగ్రులు ఉత్పత్తయ్యాయి.

1947 లో దేశంలో ఆయుధ కర్మాగారాలు 16 మాత్రమే వుండేవి. వాటిసంఖ్య 1961-62 లో 204, 1964 లో 248 పెరిగింది. 1952లో పబ్లికురంగంలో ఒక ఎలక్ట్రానిక్ ఫ్యాక్టరీ నెలకొల్పబడింది. ఇప్పుడు జెట్ విమానాలుగా వ్యవహరించబడుతున్న విమానాల ఉత్పత్తికి ఒక బ్రిటిష్ వ్యాపార సంస్థతో 1956 లో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోడం జరిగింది. బెంగుళూరులోని హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ లిమిటెడు సంస్థకు చెందిన ఇంజనీర్లు అనేక రకాల విమానాలతయారీకి నమూనాలు రూపొందించారు. వాటిలో ప్రత్యేకంగా పేర్కొనదగినది శబ్ద వేగంకంటె హెచ్చు వేగంతో ప్రయాణించే హెచ్.ఎస్. 24 అనే జెట్ విమానం. ఈ విమానాన్ని పూర్తిగా భారతఇంజనీర్లే రూపొందించి నిర్మించారు. కాస్తూరులో

(ఇంకా ఉంది)

ప్రశ్నలు అనేకం సమాధానం ఒక్కటే
కిర్లోస్కర్ పేరుగల యంత్రములు
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ వాడి, ఆం. ప్రదేశ్.
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 883/3 & 3 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
హైదరాబాదు: కిర్లోస్కర్ వాడి, జిల్లా: మెదక్ (మహారాష్ట్ర స్టేట్)

పశ్చిమ గోదావరి జిల్లాలో దాళ్వాపంటకు నీటి సదుపాయాలు

తాడేపల్లిగూడెం, నవం 16

పశ్చిమ గోదావరిజిల్లాలో కలెక్టర్ శ్రీ పి యల్. శివరాం 82,500 ఎకరాలలో దాళ్వాపంటకు సేద్యపు నీటి సదుపాయాలు కలుగజేశారు. నాట్లు రాబోవు జనవరి 20 లోపుగా పూర్తి కావాలని ఉత్తర్వు లివ్వబడ్డాయి.

తాడేపల్లిగూడెం తాలూకాలో గనివవరం పల్లెకెర్ల పంచాయతీ సమితి ప్రకారముగా 83,20,1000 ఎకరాల భూమిలో ఈ ముందు దాళ్వాపంట చేయుటకు తీర్మానం ఇవ్వబడింది.

షెడ్యూల్డు కులాలవారి అవస్థలు

కేంద్ర కార్మిక మంత్రి వర్ణన

న్యూఢిల్లీ, నవం 16

కార్మికులు అనుభవించే పీడన, వివక్షతకు సమానముగానే భారత దేశంలోని షెడ్యూల్డు తెగలవారు చిరకాలం నుండి దుస్థితిని అనుభవిస్తున్నారని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు.

షెడ్యూల్డు తెగలకు చెందిన వారు కాపులను త్రవ్వుకొని కాని ఆ కాపులలో నీరు త్రాగడానికి వారు అనుమతింపబడరు.

షెడ్యూల్డు తెగలవారు పెద్ద పెద్ద భవనాలనిర్మిస్తారు, కాని వారుండేది గుడిసెలలోనే.

షెడ్యూల్డు తెగల వారు పొలాలదున్ని ధాన్యాన్ని పండించినాఆకలితో అలమటించేది వారే.

షెడ్యూల్డు తెగల వారు దేవాలయాల నిర్మించినా ఆ గుళ్ళలోకివారిని వెళ్ళనివ్వరు.

ఇట్టి అసమానత్వాలు అవస్థలను వారు యెన్నో అనుభవిస్తున్నారని శ్రీ సంజీవయ్య తెలిపారు.

ప్రకటన

సహాయక నర్సులు మంత్రసానుల కోర్సులు ఆంధ్ర ప్రదేశ్

1966 జనవరి నుండి కరీంనగర్ ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో ప్రారంభమయ్యే పై తెల్పిన కోర్సులో ప్రవేశానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థినుల నుండి 1965 నవంబర్ 30 తేదీ వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ కోర్సులో ప్రవేశానికి పాఠశాల లోని మొదటి 7 తరగతులలో ఉత్తీర్ణులై గాని, దానికి సమానమైన విద్యార్హతలు గాని కలిగి ఉండాలి. శిక్షణలో ప్రవేశం తేదీనాటికి 17 సంవత్సరాలకు తక్కువగా కుండాను, 30 సంవత్సరాలకు మించకుండాను వయసు ఉండాలి. దరఖాస్తుదారు అవివాహిత అయిఉండాలి.

దిగువ తెల్పిన వివరాలతో దరఖాస్తులను, నేరుగా జిల్లా వైద్యశాఖాధికారి, జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి, కరీంనగర్‌కు 1965 నవంబర్ 30 వ తేదీలోపు అందునట్లుగా పంపాలి.

1. పూర్తి పేరు.....
2. వయసు, జననతేది.....
3. విద్యార్హతలు, బోధనాభాష.....
4. జన్మస్థలం.....
5. ఒక్కరేనా/వివాహిత/విడాకులు.....
6. ఉత్తర ప్రత్యుత్తరాల నిమిత్తం నివాస విలాసం.....
7. స్వంత విలాసంగల కవరు.....

కోర్సు తెలుగులో జరుగుతుంది. రెండు సంవత్సరాలవరకు కోర్సు వుంటుంది. జీతమెన్సులతోసహా నెలకు రు. 50 (రూపాయలు యాభయి) మాత్రమే చొప్పున నెలకు అయిన అభ్యర్థినులకు స్టయిఫండు ఇవ్వబడుతుంది. అభ్యర్థినులు స్వంతఖర్చుపై కరీంనగర్ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో సెలక్షన్ కమిటీముందు హాజరుకావాలి. శిక్షణ కేంద్రంవున్న ప్రాంతానికి చెందిన వారికి ఉన్నత విద్యార్హతలుగల అభ్యర్థినులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

సం. సూపరింటెండెంటు డి.ఎం.ఓ.
కరీంనగర్.



హైదరాబాద్-ఎ

గురువారం నవంబర్ 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తి సుధ, 7-00 తె-వా 7-15 పాంజలి (విజయవాడ నుండి రిలే), 7-30 కె.పి.అరుణాచలం: నాదస్వరం, 7-45 సంగీతశిక్షణ 8-00 అం-వా, 8-15సంకీర్తనం, 8-30 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 అం-వా, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 మగంసంగీత: 2-10 ఉ-వా, 2-30 గజానన్‌రావ్ జోషీ: పఠియిన్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి (విజయవాడ నుండి రిలే), 5-50 బాలవిహార్ (విజయవాడ నుండి రిలే), 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00తె-వా, 7-15 దీక్ష, దరలు 7-30 చతురంగం (విజయవాడ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి, (విజయవాడ నుండి రిలే), 8-30(ఢిల్లీ నుండి రిలే), 8-45 విరామ సంగీతం, 8-50 పార్లమెంటులో నేడు 8-55 వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కవితా గోష్ఠి, 10-00 రసూల్‌ఖాన్, పన్నాలాల్ ఘోష్: వేణువు, 10-30అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

గ్రామీణ స్వచ్ఛంద దళాన్ని 8 లక్షలకు పెంచాలని నిర్ణయం

అధికాహారోత్పత్తికి, పౌరరక్షణకు ఈవాలంటీర్ల వినియోగించుకునే పథకం

హైదరాబాదు, నవం 16

రాష్ట్రంలో ఆహారోత్పత్తిని సమరోత్సాహముతో అత్యవసరముగా అధికం చేయడానికి గ్రామీణ స్వచ్ఛంద దళాన్ని ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ స్వచ్ఛంద కార్యకర్తల దళాన్ని పునర్వ్యవస్థీకరించి పై కార్యాలకే కాకుండా రైలుమార్గాలను సంరక్షించడానికి ప్రధానమైన కమ్యూనికేషన్లకేంద్రాలను కాపాడడానికి కూడా వినియోగించుకోవాలని ప్రభుత్వము నిశ్చయించింది.

ఒకవైపులగ్రామీణ దళాలను దాదాపు 8లక్షల సంఖ్యకు పెంచాలని ప్రతిపాదించబడింది

ఈ దళాలకు ఉచ్చేశిక్షణను వెంటనే ప్రారంభిస్తారు. ప్రతి జిల్లానుండి ఎన్నుకోబడిన రుగురు అధికార వ్యక్తులకు మ్యానేజర్లుగా శిక్షణ ఇవ్వబడుతుంది. నగరంలోని ఇ.యమ్ ఇ సెంటర్‌లో 14 డిసెంబర్ నుండి మ్యానేజర్ల శిక్షణ ప్రారంభమవుతుంది. శిక్షణ తరగతులను సైనికాధికారులు నడుపుతారు బ్రిగేడియర్ సయీద్‌తోపాటు కొందరు ఉన్నతాధికారులతో కూడుకొన్నకమిటీ శిక్షణ పాఠ్యక్రమాన్ని రూపొందిస్తుంది.

మ్యానేజర్ల శిక్షణ

శిక్షణ పాఠ్యక్రమంలో సాధారణముగా మెకానికల్ పౌరరక్షణ తదితర అంశాలు వుంటాయి. కమ్యూనికేషన్లకు భంగం వాటిల్లితే వాటిని వెంటనే బాగుచేయడం, పౌరరక్షణకు గాను ఉపయోగించవలసిన ఆయుధాలపాడకం, శారీరక శిక్షణ-ఇంకా వర్తమాన రాజకీయ పరిణామాల గురించి కూడా శిక్షణ ఇస్తారు.

మొదటు ఒక మ్యానేజర్ల దళానికి శిక్షణ ఇచ్చిన తర్వాత రెండో దళానికి శిక్షణఇస్తారు. ప్రతిదళంలో పదిజిల్లాల మ్యానేజర్లు చేరివుంటారు. ఈ మ్యానేజర్లు తమకి శిక్షణను పూర్తి చేసుకున్న తర్వాత తాలూకాస్థాయిలో గ్రామీణ స్వచ్ఛంద దళాలకు శిక్షణ తరగతులను నడుపవలసి వుంటుంది.

వాలంటీ పనులు

ఈ గ్రామీణ వాలంటీర్ల దళము గ్రామాల్లో అధికాహారోత్పత్తి రైతులను ప్రోత్సాహించి ప్రభుత్వానికి తోడ్పడగలదని, ఈఅత్యవసర పరిస్థితులలో పౌరరక్షణకు అన్నివిధాలవీర్పాట్లు చేసి, అధికారులకు-ప్రజలకు మధ్య సాధ్యమైనంతగా సాన్నిహిత్యాన్ని తేగలదని, ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. మారుమూల గ్రామాల్లోవున్న ప్రజలకు పేటి ప్రపంచ ప్రతి గతులను తెలియజేస్తూ ఈ వాలంటీర్లు ప్రజలను జాగృతులుగాచేసి గ్రామాల్లో చైతన్యాన్ని సృష్టించి మానవ వాయకత్వానికి పునాదులు వేయగలరని ఆశించబడుతున్నది.

దళపతుల శిక్షణ

ఇక దళపతులకు, ఉప దళపతులకు కూడా ప్రత్యేకశిక్షణ తరగతులను నడుపుతారు వీరికి రైఫిల్ మొదలైన ఆయుధాలను ఉపయోగించేందుకు, ప్రథమ చికిత్స చేసే యోగ్యత కలుగచేసేందుకు శిక్షణ ఇస్తారు. సాధారణ వాలంటీర్లకు ఈ ఆయుధాల శిక్షణ ఇవ్వబడదు.

మ్యానేజర్లకు మూడు వారాల పాటు, దళపతులకు, ఉప దళపతులకు 7 రోజులపాటు శిక్షణ తరగతులు వుంటాయి. రైలుమార్గాలు వెంబడి కావలావుండే దళాలకు రైల్వే అధికారులు ప్రత్యేకించి కావలా శిక్షణ ఇస్తారు.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిసుధ, 7-00 తె-వా, 7-15 పాంజలి, 7-30 సంగీత శిక్షణ, 7-45 కె.వి.యంవద, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 అల్లం కోటీశ్వరరావు: గోటు వాద్యం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 గానసుధ 12-15 వార్తలు - వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే), 1-00 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి. 5-50 బాలవిహార్ 6-00 అం-వా, 6-05 పద్యపఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, (హైదరాబాదు నుండి రిలే), 6-30 వ్యావసాయిక విషయాలు, (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-30 చతురంగం (రూపకం), 7-45 రాగం, తానం, పల్లవి: ఎమ్.ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, 8-30 ఢిల్లీ నుండిరిలే, 8-45 చిత్రతరంగిణి 8-55 వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-25 విరామసంగీతం, 9-30 కవిగోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే), 10-00 సంగీత రూపకముల నుండి పాటలు, రామకలాపం 10-30అం-వా 0-35 ప్రసారసమాప్తి.

హోంగార్డుల సంఖ్య

రాష్ట్రంలో మొత్తం ఒక వంద హోంగార్డుల కంపెనీల ఏర్పాటు జరిగింది. పథకాన్ని అనుసరించి వంద కంపెనీల సంఖ్య పూర్తి అయినది. ఈ వంద కంపెనీలలో మొత్తము 11 వేల హోంగార్డులు వున్నారు. ఇంతకు పూర్వం 60కంపెనీలుమాత్రమే వుండేవని తర్వాత క్రమేణా సంఖ్యను వృద్ధి చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

నేడు, రేపు ఉ॥ 11-30 కు ప్రత్యేక ఆట

శ్రీ శారదా వారి:

పల్నాటి యుద్ధం

(కొత్త ప్రింటు) (తెలుగు)

శ్రీ శారదా వారి

పల్నాటియుద్ధం

సరి కొత్త కాపీ

తా॥ ఎ.వాగేశ్వరరావు, ఎస్.వరలక్ష్మి, కె. శే. కన్నాంబ, లింగమూర్తి, డా॥ సుబ్బారావు.

దర్శకత్వం: ప్రసాద్.

ప్రభాత్ టాకీస్

హైదరాబాద్

18వ సంయుక్త వారం

వి. ఆర్. ఫిల్మ్స్ మహోజ్వల చిత్రం

వసంత్ అజంతా

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

మరియు సాదియా-బారంగాబాద్

లిబర్టీ సింధ్

బాంబే లాతూర్

మూవీస్ (ప్రైవేట్ లిమిటెడ్) వారిచే

నేడే చూడండి

శ్రవణపేయమైన పాటలతో కుటుంబములకు సందేశాన్నిచ్చే ఉత్తమ చిత్రం

శ్రీ పిక్చర్స్:

సహేలి

SAHELI

తా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రబాబు, నుల్లోచనాఘటర్జీ, బాబ్లు.

దర్శకత్వం: అర్జున్ హింగోరని

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనందజీ

రాయల్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు స్టేట్-బారంగాబాద్

—ఆగస్ట్ పిక్చర్స్ రిలీజ్.

నేడే చూడండి నేడే చూడండి

రాహత్ మహల్- ముషీరాబాద్

కీ॥ శే॥ హెచ్. యమ్. రెడ్డి సమర్పించిన

రోహిణి వారి: "ప్రతిజ్ఞ" (కొత్త ప్రింటు)

తా॥ సావిత్రి, గిరిజ, గుమ్మడి, శాంతారావు, రాజనాల, రమణారెడ్డి.

ఆటలు: 6-15, 9-15

నేడే చూడండి: నేడే చూడండి

అంజలీదేవి సమర్పించు చిన్ని బ్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

తా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్

—వాణి రిలీజ్

6వ సంయుక్త వారం

రంగులలో అనుమానాస్పద సన్నివేశాలతో మనోహరంగా చిత్రీకరించిన మహత్తర మనోజ్ఞ గాథాచిత్రం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు

సంగీతం: కె. వి. మహాదేవన్

పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ నూతన నటుడు కె. వి. వాగేశ్వరరావు. గీతాంజలి, ప్రభాకరరెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, శాంతి, నిర్మల మున్నగువారు.

కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

3వ వారం శ్రీ నివాస్—వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం



అశోక్ ప్యారడైజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

మోహన్ - నిజామాబాద్

త్రివారం

మహత్తరమైన సైగాథా చిత్రం

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాక్‌స్కోప్)

(ఎ. ఎస్. 117)

(వయోజనులకు మాత్రమే)

తా॥ పైర్ ఎంజెలి. కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసెన్.

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

-విజయ రిలీజ్

2 రోజులు మాత్రమే

దీపక్-హైదరాబాద్

ఆటలు: 2-00, 5-30, 9-00

మెట్రిక్ పద్ధతిలో ఆలోచించండి

ఒక ఆర్ = 10 మీటర్లు X 10 మీటర్లు



ఒకటవ అక్టోబరు, 1965 నుండి భూమిని సర్వే చేయడానికి, కొలవడానికి మెట్రిక్ కొలతలు

1వ అక్టోబరు నుండి భూ వ్యాపార విషయంలో మెట్రిక్ కొలమానములే న్యాయబద్ధమైనవిగా ఉంటాయి. కాబట్టి భూమిని కొలవడానికి ఎకరములు, చదరపు గజాలు కాక ఆర్లను, హెక్టార్లను ఉపయోగించండి.

హెక్టార్	=	2.47 ఎకరములు
ఆర్	=	119.60 చ॥ గజములు
చ॥ మీటరు	=	1.20 చ॥ గజములు

వ్యాపార విషయాలలో భూమియొక్క పొడవును, వైశాల్యాన్ని, వాల్యూమును, బరువును కొలవడానికి, మెట్రిక్ పద్ధతి మాత్రమే ఇప్పుడు న్యాయబద్ధమైన పద్ధతి.

మెట్రిక్ విధానంలో ఆలోచించండి. మీకూ, దేశానికీ సహాయపడండి.

మెట్రిక్ తూకములు, కొలమానములు మాత్రమే యిప్పుడు న్యాయబద్ధమైనవి

DA-65/335

19-11-65 శుక్రవారం మ॥ 12-30కు

గొప్ప విడుదల

మానవుడు మానవుని ఎందుకు హత్యచేస్తాడు?
మన్నిహితం, విశ్వశాంతం మానవుని ఎందుకు బద్దలుచేయును?
ప్రణయానికి హృదయాలు ఎందుకు బలిసంచును,
మానవత్వపు విలువల చిత్రీకరించిన యీ చిత్రంలో సమాధానాలు కలవు.

జుగల్ ప్రొడక్షన్స్: ఫైసలా

నిర్మాణం, దర్శకత్వం: జుగల్ కిషోర్ — సంగీతం: ఉషాఖన్న

తా॥ షేక్ ముక్తార్, ఎల్. విజయలక్ష్మి, జుగల్ కిషోర్, హెలెన్, జగదీప్, జగ్‌దేవ్, నిరంజన్ శర్మ, జీవన్:

లిబర్టీ (ఐడియల్ జాగ్, హై) ప్రకాశ్ (మంగళ్ హాట్, హై) అలంకార్ (సికింద్రాబాద్)

నవంబర్ 19 నుండి 21వ తేదీవరకు ప్రతిరోజు 4 ఆటలు: 12.30, 3.30, 6.30, 9.30

-దిల్వాడీ రిలీజ్

19-11-65 శుక్రవారం మ॥ 12-15కు

గొప్ప విడుదల

శ్రవణపేయమైన సంగీతం మనోహరమైన సన్నివేశాలుగల చిత్రం

రామానంద్ సాగర్ వారి:

* ఆర్జూ *

(ఈస్టుమన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్ — సంగీతం: శంకర్ జైకిషన్

తా॥ రాజేందర్ కుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్ హుసేన్, అచలసచదేవ్, ధుమల్, బాబాబాల్సీకర్, మాలిక మరియు మహమూద్:

జమ్‌ఖుద్ (హైదరాబాద్) ఆషా (కాలిబండ) మినర్వా (సికింద్రాబాద్)

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12.15, 3.15, 6.15, 9.30

మరియు స్టేట్ (వరంగల్) లక్ష్మి-గుల్బర్గా

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

నవంబర్ 19 వ తేది ఉ॥ 11.30 గం.

విడుదల

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: పేకాంతం రాఘవయ్య — సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి

పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ — మాటలు: ఆచార్య ఆత్రేయ

దీపక్-హైదరాబాద్ నటరాజ్-సికింద్రాబాద్

శుక్రవారం 19 నుండి ఆదివారం 21 వరకు రోజు 4 ఆటలు
ఉ॥ 11-30, 2-45, 6-00, 9-30

రాజరాజేశ్వరి-వరంగల్

రాష్ట్ర పారిశ్రామిక కార్మిక పరిస్థితిని ఈనెల 18వ చర్చించిన యజమానులు ఉద్యోగుల ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర కార్మిక రవాణా సమాచారశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రసంగించారు.

స్వల్పకాలిక పంటలకు ప్రాధాన్యాన్ని ఇవ్వాలి

ఆహార కొరత నివారణకు సూచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 18

ఈ సంవత్సరం ఆహార రంగములో ఏర్పడిన ఇబ్బందుల నివారణకు దిగుమతులకొనసాగిస్తూనటతోపాటుస్వల్పకాలికపంటలనువండించాలని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సభ్యులు అభిప్రాయపడినారు. వ్యవసాయానికై నీరును గరిష్ఠ పరిమితిలో వాడుకొనేందుకై డీజిల్ ఆయిల్ విద్యుచ్ఛక్తి ఇతర సౌకర్యాలను రైతులకు కల్పించాలని అవసరమైతే సబ్సిడీలు ఇవ్వాలని ఈ సమావేశంలో సూచన చేయబడినది.

పి. ఆర్. పటేల్ (గుజరాత్) ఆహార ధాన్యాల స్వేచ్ఛా నిల్వకు అవకాశాలు కల్పించాలని కోరారు. పి. తిరుతిరుమల్ (మద్రాస్) రైతులనుండి కొంతధాన్యాన్ని లెవీగా సేకరించి మిగతాది స్వేచ్ఛ వ్యాపారానికై వదలివేయాలన్నారు. పి. వెంకటసుబ్బయ్య (ఆంధ్ర) వాణిజ్యపరిస్థితులే కాక వ్యవసాయోత్పత్తి పరిపాలనా యంత్రాంగపు విధానాలు కొన్ని అడ్డంకులుగా ఉన్నాయన్నారు దిగంబర్ సింగ్ రామ్‌సహాయ్, లధన్ చౌధరి రైతులపట్ల తగినంతగా ప్రోత్సాహాన్ని కల్పించాలన్నారు.

....

శ్రీ బి. సత్యనారాయణమూర్తి బాలల పుస్తక రచనకు బహుమతి

న్యూఢిల్లీ, నవం 16

ఈరోజు జరిగిన 11వబాలల పుస్తకాల బహుమతి పోటీలో కేంద్ర విద్యా సాంస్కృతికశాఖ తెలుగులో శ్రీ బి. సత్యనారాయణమూర్తి రచించిన "బాలల కొమ్మలు-నెహ్రూజీ" అన్న పుస్తకానికి రూ. 1000-బహుమతిని ప్రకటించింది.

.....

నిజామాబాద్ ముదిరాజ నవయువక సంఘం

నిజామాబాద్, నవం 16

ముదిరాజ్ నవయువక సంఘావరణలో శ్రీ యిర్ల చిన్నలింగయ్యగారి అధ్యక్షతన బాలల దినోత్సవం జరుపబడినది. వివిధ ఆట పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు శ్రీ ఒడ్డన్నగారు బహుమతులు పంచిపెట్టారు. ఈ సందర్భమున ప్రేయసులు యస్. నరసింహవర్మ, సి. బాబు, టి. పోచయ్య మరియు కె. యస్. వర్మగార్లు బాలల దినము మరియు పండిత జవహర్లాల్ నెహ్రూగారి జీవిత విశేషముల గూర్చి వివరిస్తూ ఉపన్యసించారు.

తుదకు శ్రీ వి.యస్.వర్మ ప్రధాన కార్యదర్శిగారు పిల్లలకు మిఠాయిలు పంచిరి జాతీయ గీతంతో సభా కార్యక్రమము ముగిసినది.

—

కాశీ హిందూ యూనివర్సిటీ పేరు మార్పునకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవం 16

అవారస్ హిందూ విశ్వవిద్యాలయాన్ని "మదన్ మోహన్ మాలవ్యా కాశీ విశ్వవిద్యాలయం" గా పేరు మార్చుతూ సంతిపాదించబడినబిల్లును నిన్న రాజ్యసభ ఆమోదించింది. కీర్తిశేషులయిన శ్రీ మదన్ మోహన్ మాలవ్యా స్మారకార్థం విశ్వవిద్యాలయం పేరును మార్చవలసి పార్లమెంటు ఒక అధికార సవరణను కూడా సభ ఆమోదాన్ని పొందింది.

పశ్చిమ గోదావరి జిల్లా బియ్యం రవాణా

తాడేపల్లిగూడెం, నవం 16

పశ్చిమ గోదావరి జిల్లానుండి నవంబరు మాసానికి కేంద్రప్రభుత్వానికి కేటాయింపబడిన 10 వేల టన్నుల ఉప్పుడు బియ్యంలో అప్పుడే 8500 టన్నులు అక్కడికి రవాణా చేయబడినాయని జిల్లా ధాన్యవిక్రయ ఉద్యోగి శ్రీ సి. వెంకటేశ్వరరావు చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పశ్చిమ బియ్యం, ఉప్పుడుబియ్యం కలిసి 5 వేల టన్నులు ఈనెలలో మైసూరుకు పంపబడునని ఆయన అన్నారు. అట్లాగే మహారాష్ట్రానికి గాను కడప, కర్నూలు, కృష్ణా, గుంటూరుకు కేటాయింపబడిన 1700 టన్నుల బియ్యం రవాణా ఇంకా పూర్తి కాలేదని ఆయన తెలిపారు.

రక్షణ కృషి, నీటి పారుదల, విద్యుదుత్పాదన ప్రాజెక్టులకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, నవం 16

రక్షణ కృషి, వ్యవసాయోత్పత్తిని పెంపొందింప చెయ్యడానికి, పూర్తి కావస్తున్న నీటి పారుదల, విద్యుదుత్పాదన ప్రాజెక్టులనూ, రవాణా సౌకర్యాలను త్వరగా అభివృద్ధి పరచడానికి ఉద్దేశించిన పథకాలను అతిశీఘ్రంగా పూర్తి చెయ్యడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రణాళిక సంఘం భావిస్తున్నదనీ, అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనవలసిన నిలుగా 1967-67వ సంవత్సరపు ప్రణాళికలో మార్పులు చేసి నీటికి ఇలా ముందు ప్రాధాన్యం ఇవ్వడం శేష ఇతర రంగాలలో పెట్టుబడులు తగ్గించునని ఇక్కడ జరిగిన ప్రణాళిక సంఘం కాలాలకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో ప్రణాళికా సంఘ అధ్యక్షులు శ్రీ అశోక్ మేహతా తెలియ చేశారు.

శ్రీ అశోక్ మెహతా ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గురించి వివరిస్తూ వివిధ కార్యక్రమాలు అమలు పరచడానికి కావలసిన నిధులు లేక పోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదనీ మన రక్షణ అవసరాలు పెరిగాయనీ, అమెరికా సహాయం తగ్గే సమయంలో పరిశ్రమలలో అవసరమయ్యే ముడి సరుకులు, యంత్రాలు, యంత్రాల విడిభాగాల దిగుమతి తగ్గించుకోవలసి వస్తున్నదనీ కూడా ఈ సమావేశంలో తెలియ చేశారు. స్వయం పోషకత్వం సాధించడానికి మనం ఇకపై కూడా తీవ్ర కృషి కొనసాగించవలసి ఉన్నదనీ, మనం పాక్ దురాక్రమణకు అంతే పరంగాలో కూడా వెనుకంజ వెయ్యకూడదనీ సభ్యులు గట్టిగా అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ తగడే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈనెల 18వ తేదీన కూడా ఈ సమావేశం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

—

భారతవిమాన మార్గాల సంస్థకు ఐదో కారవెల్లి విమానం

న్యూఢిల్లీ, నవంబరు 16

భారతవిమానయాన మంత్రిత్వశాఖ పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘసమావేశము ఇక్కడ జరిగింది.

ఈనెలాఖరులోగానీ లేదా వచ్చేనెల ఆరంభంలోగానీ భారత విమాన మార్గాల సంస్థకు ఐదో కారవెల్లి విమానం సమకూరగలదని తలంపు. ఆతర్వాత, వచ్చే జనవరినుంచి హైదరాబాదుకు ఈ కారవెల్లి విమానసర్వీసును యేర్పాటుచేయాలని భారత విమాన మార్గాలసంస్థ తలపెట్టింది.

ఇక్కడ జరిగిన పార్లమెంటుసభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో భారతవిమానయానశాఖమంత్రి శ్రీ రాజబహదూర్ ఈ విషయాన్ని తెలియచేశారు.

కొద్దిరోజుల క్రిందట కాను పార్డు విమానాన్ని చూశానని మంత్రి చెప్పారు. శుక్రవారు 26వ తేదీలో కూర్చోటానికి వీలౌతుంది. ఈ రకపు విమానాన్ని కొనేముందు ఈ విమానానికి గాను వచ్చే మార్చి నెలలో పరీక్షలు జరిపి ఈ విమానం ఎలా పనిచేస్తే, దీనివలన లాభనష్టాలేమిటో పరిశీలించాలని తలంచారు. తర్వాత కొన్ని విమానాలను ఖరీదుచేయటానికి వీలుంది. చక్కర్లపండవర్గ ప్రణాళికలో ఇందుకు కేటాయింపుజరిగింది. ఫోకర్ ఫ్రెండ్ విమానం కాళ సాటిగా చలివెయోగించటానికి వీలుకాని మార్గాలలోఈ విమానాలను ఉపయోగించవచ్చు.

భారతవిమానాల కొరకు శిక్షణ ఇవ్వటము గురించి మాట్లాడుతూ ఇందుకుగాను ఒకసంఘం యేర్పాటుచేయబడిందనీ, భారతవిమానయానశాఖ, భారత విమానమార్గాలసంస్థ, భారత విమాన దళం ప్రతినిధులు దీనిలో సభ్యులని మంత్రి చెప్పారు. వైమానిక సంస్థల కొరకు ప్రస్తుతము ఫ్లయింగ్ క్లబ్బుల నుంచి రిక్రూట్లను తీసుకొని శిక్షణయివ్వటం జరుగుతున్నది.

తోళ్ళు, తోలు వస్తువుల ఎగుమతుల పెంపుదల

కాన్పూర్‌లో నేడే గోష్ఠి ప్రారంభం

కొత్తఢిల్లీ, నవంబరు 16

కాన్పూర్‌లో ఈ నెల 17 వ తేదీన "పరమ చేసిన తోళ్ళు, తోలు వస్తువుల యెగుమతులు" అనే విషయముపై మూడు రోజులపాటు జరిగే గోష్ఠిని కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ప్రారంభిస్తారు విదేశీ వాణిజ్యాభివృద్ధి వ్యవహారాల భారతీయ సంస్థ కాన్పూర్‌లోని తోళ్లు, తోలు వస్తువుల ఎగుమతుల అభివృద్ధి సంఘ సహకారముతో ఈ గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నది. పరమచేసిన తోళ్లు తోలు వస్తువులు ఇతోధికంగా ఎగుమతి చెయ్యడానికి అవకాశము ఉన్నందున ఈ విషయంపై చర్చ జరపాలని నిర్ణయించారు.

తోళ్ళు, తోలు వస్తువులు అన్ని దేశాల కంటె ఎక్కువగా ఫ్రాన్సు నుంచి ఎగుమతి అవుతున్నాయి. వీటి యెగుమతుల విషయంలో ద్వితీయ స్థానం బ్రిటన్‌దే. తృతీయ స్థానము భారత దేశానికి లభించింది. 1964-65 లో సుమారు రూ. 8 కోట్లు విలువ చేసే పరమచేసిన తోళ్ళు తోలు వస్తువులు మన దేశము నుంచి యెగుమతి అయ్యాయి.

తోళ్ళు, తోలు వస్తువులు అందులోముఖ్యంగా పాదరక్షలతయారీ, యెగుమతులకు సంబంధించిన సమస్యలపై ఈ గోష్ఠిలో చర్చలు జరుగుతాయి.

...—

"బాలల నేరాలు-నివారణకై పోలీసుల కృషి"

ఢిల్లీలో గోష్ఠికి శ్రీ నందా ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవం 16

"బాలల నేరాలు-నివారణ విషయంలో పోలీసుల కృషి" అనే అంశంపై న్యూఢిల్లీలో ఈ నెల 26, 26, 27వ తేదీలలో జరిగే గోష్ఠిని భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభిస్తారు దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన నేర పరిశోధన కేంద్ర సంస్థ ఈ గోష్ఠి ఏర్పాటు చేస్తున్నది. బాలల నేరాలను గురించి, పోలీసులు ఇటువంటి నేరాలు జరగకుండా నివారించేందుకు గల అవకాశాలను గురించి, బాల నేరస్తులకు పునరావాసం కల్పించేందుకుగల అవకాశాలను గురించి ఈ గోష్ఠిలో చర్చిస్తారు. ఇందుకు సంబంధించిన అయిదవ ప్రణాళికలో అమలు జరిపే కార్యక్రమాలను గురించి కూడా ఈ గోష్ఠిలో పరిశీలన జరుపుతారు.

—...

భారతీయ కళాసమితిలో బాలల దినోత్సవము

హైదరాబాదు, నవంబరు 16

భారతీయకళాసమితి హైదరాబాద్ శాఖ తమ బాలమండలి రెండవ వార్షికోత్సవము, బాలలదినోత్సవ పండగ్గా ఇసామియా బజారులోని సర్వోదయఆఫీసునందు నిర్వహించినది. ఆ సందర్భములో బాల బాలికలకు దస్తూరి, డ్రాయింగు, స్కిప్పింగు, నృత్యములు పాటలు మొదలైనవిలో పోటీలు నిర్వహించి బహుమతులివ్వబడినవి.

ఈ ఉత్సవమునకు ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి సెక్రటరీ శ్రీ సి.వి. రావుగారు అధ్యక్షతవహించి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చారు విమ్ముటవారు పిల్లలనుద్దేశించి నెహ్రూగారి జీవిత విశేషములను చక్కగా వివరించారు. బాలమండలి పిల్లల చేత వినోద కార్యక్రమములు చేయబడినవి అనంతరము బాలమండలి సెక్రటరీ కుమారి శ్రీ కోటేశ్వరి వందన సమర్పణగావించిన తర్వాత "జనగణమన"తో ఆనాటి ఉత్సవము జయప్రదముగా ముగిసినది.

హైదరాబాద్ క్రికెట్ జట్టుకు గులామ్ అహమద్ ట్రాఫీ

మద్రాసు, నవం 16

హైదరాబాదు జాలర క్రికెటు జట్టు, అంతర రాష్ట్ర పాఠశాలల క్రికెటు టోర్నమెంటు (దక్షిణ మండలము) ఫయినల్స్ మ్యాచ్‌లో మద్రాసు జట్టుకు ఒక ఇన్నింగ్స్ 184 పరుగుల ఆధిక్యంతో ఓడించి గులామ్ అహమద్ ట్రాఫీని నిలబెట్టుకున్నది. హైదరాబాదు జట్టు ఈ టోర్నమెంటులో గెలుపొందడము ఇది ఎనిమిదవ పర్యాయం. మద్రాసు మెరీనాలో ఈ మ్యాచ్ జరిగింది.

అఖిలభారత అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్:

ఉస్మానియా ఫయినల్స్ ప్రవేశం

హైదరాబాద్ నవం 16

గత సాయంత్రం ఫతేమైదాన్ స్టేడియంలో జరిగిన అఖిల భారత అంతర్విశ్వవిద్యాలయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ సెమి ఫయినల్ మ్యాచ్‌లో ప్రస్తుత ఛాంపియన్‌లయిన, ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు జబల్పూర్ విశ్వవిద్యాలయం జట్టును సునాయాసంగా- 15-8, 15-7, 15-8 స్కోరుతో ఓడించింది.

లోగడ ఉస్మానియా మద్రాసును 15-5, 15-10, 17-15 స్కోరుతో ఓడించి దక్షిణ మండలం ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకున్నది. జబల్పూరు జట్టు పశ్చిమ మండలం ఛాంపియనులు. ఖన్నాకు ఆసియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

లక్నో, నవం 16

ఇక్కడ యు.పి. స్పోర్ట్స్ కౌన్సిలు ఇండోర్ స్టేడియంలో ముగిసిన మొదటి ఆసియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషులసింగిల్స్ ఫయినల్స్‌లో వి. ఖన్నాకు చెందిన 22 సంవత్సరాల యువ ఆటగాడు దినేష్ ఖన్నా థాయ్‌లాండ్ ఆటగాడు ఎస్ రట్టనసర్న్‌ను ఓడించి ఛాంపియన్‌షిప్‌ను సాధించాడు. స్కోరు: 15-8, 15-12.

ఖన్నా ఛాంపియన్‌షిప్‌ను గెలవడం ఇదే మొదటిసారి.

సికింద్రాబాదు డివిజనుకు హార్స్ ఫీల్డు షీల్డు

హైదరాబాదు, నవం 16

గత సాయంత్రం ఇక్కడ సమాప్తమైన కేంద్ర రైల్వే అంతర మండల అథ్లెటిక్ పోటీలో సికింద్రాబాదు డివిజను జట్టు విజయంపొంది హార్స్ ఫీల్డు షీల్డును నిలబెట్టుకున్నది.

జబల్పూర్‌కు చెందిన డి-కె-సహా 18 పాయింట్లు సాధించి వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను పొందాడు.

మహిళల ఛాంపియన్‌షిప్ జాన్సీ డివిజనుకు లభించింది.

రష్యన్ ఫుట్ బాల్ జట్టుకు విజయం

కలకత్తా, నవం 16

మన దేశంలో పర్యటిస్తున్నరష్యన్ రిపబ్లిక్‌ల ఫుట్ బాల్ జట్టుకూ-భారత ఫుట్ బాల్ జట్టుకూ మధ్య ఇక్కడ రవీంద్ర సరోవర్ స్టేడియంలో జరిగిన రెండవ అంతర్జాతీయ పోటీలోరష్యన్ ఫుట్ బాల్ జట్టు 2-0 స్కోరుతో విజయం పొందింది. ఆట రెండు భాగాలలోనూ రెండు గోల్స్ జరిగాయి.

మూడవ 'టెస్టు'లో రష్యన్‌ల విజయం

జలంధర్, నవం 16

ఇండియాలో పర్యటిస్తున్న సోవియట్ (ఉక్రెయిన్) అథ్లెట్ల జట్టు కూ భారత అథ్లెట్లజట్టుకూ మధ్య ఇక్కడ జరిగిన మూడవ 'టెస్టు'లో అతిథుల జట్టు విజయం పొందింది. మొత్తంమీద 25 పోటీలు జరగ్గా పన్నెండింటిలో భారతీయఅథ్లెట్లు గెలిచారు.

"ఏ" డివిజను కబడ్డీ లీగ్

హైదరాబాదు, నవంబరు 16

ఇక్కడ హెల్టు లీగ్ మైదానంలో జరిగిన 'ఏ' డివిజను కబడ్డీ లీగ్ ఛాంపియన్ షిప్ పోటీలో రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ జట్టు విశాల్ నగర్ జట్టుపై విజయము పొందింది. స్కోరు: 6-1.

హెల్టులీగ్-భారతనవయుగ సంఘం జట్లకు మధ్య జరిగిన మరో పోటీలో మొదట పేర్కొన్నజట్టు 18-9 స్కోరుతో గెలుపొందింది.

బెహర ముద్దవులా క్రికెట్ టోర్నమెంటు

హైదరాబాదు, నవం 16

ఇక్కడ జరిగిన బెహర ముద్దవులా క్రికెట్ టోర్నమెంటు మొదటిరౌండు పోటీ ఫలితం ఈవిధంగా ఉంది:-

జి ఖానామైదానంలో జరిగిన మ్యాచ్‌లో డెక్కన్ బ్లూస్ జట్టు లింగంపల్లి జట్టును ఓడించింది.

స్కోరు:-డెక్కన్ బ్లూస్ 227, 172 (4 వికెట్లకు డిక్లేర్ చేయగా), లింగంపల్లి: 126, 148 (8 వికెట్ల నష్టానికి)

...—

రిటైరయిన ఉద్యోగులకు కూడా బహుమతి పథకం విస్తరణ

హైదరాబాద్, నవం 16

ప్రభుత్వ కార్యాలయాలలో పని నిర్వహణవిధానానికి అభివృద్ధిదాయక నిర్మాణాత్మక సూచనలు కావించే పభుత్వోద్యోగులకు బహుమతులు ఇచ్చే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు రిటైరయిన ఉద్యోగులకు కూడా విస్తరించింది. కాగా రిటైరైన ఉద్యోగులు కూడా ఈ బహుమతులకు అర్హులన్న మాట.

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

హైదరాబాద్, నవం 16

ఆంధ్రవిశ్వవిద్యాలయ 39వ స్నాతకోత్సవం వాల్తేరులో విశ్వవిద్యాలయ ఆవరణయందు డిసెంబరు 11వ తేదీ సాయంకాలము 5 గంటలకు జరుపబడును.

తాడేపల్లిగూడెం మంచినీటి సరఫరా పథకం

మంత్రి శ్రీ చెంచు రామానాయుడు సలహా

తాడేపల్లిగూడెం: నవం 16

పురపాలక సంఘ ఆటవీ శాఖా మంత్రి శ్రీ యన్. చెంచు రామానాయుడు గత శుక్రవారము ఇచ్చట ఆయన కివ్వబడిన పౌర సన్మాన సమావేశ సందర్భాన మాట్లాడుతూ దేశమింకా ఆహార దృష్ట్యా స్వయం సమృద్ధి కాలేదని, ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో ప్రజలందరూ అధికాహారోత్పత్తికై కృషి చేసి రక్షణకు ముద్దతు నివ్వాలని ఉద్బోధించారు.

ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వము పురపాలక సంఘం వారికి ఎక్కువ సహాయము చేయజాలదని, కాబట్టి వారు ప్రజల వద్ద నుండి ఋణాలను సేకరించి మంచి నీటి సరఫరా పథకాన్ని పూర్తి చెయ్యాలని ఆయన సలహా నిచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు. యం. యల్. ఎ. శ్రీ అల్లూరి బాపినీడు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బాలల దినోత్సవము

హైదరాబాదు, నవం 16

న్యూఖలేజీ హైస్కూలు పైయోజన విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమావేశమై వర్ధంతి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా వైభవముగా జరిపినారు. శ్రీ బి రమణారావుగారు అధ్యక్షులుగా నుండిరి శ్రీ జి. వి. యస్. శర్మ, శ్రీ యం. నారాయణరావు, శ్రీ వి-యస్-సూర్యనారాయణ, శ్రీ కె-లోకనాథంగారలు నెహ్రూజీ జీవితాలను గూర్చి, తత్వాలనాశ్యకతను గూర్చి విద్యార్థుల నుద్బోధించారు. విద్యార్థులందరు నెహ్రూజీ సిద్ధాంతాలను ఆచరిస్తూ దేశరక్షణకై సాయపడుతూ ప్రయత్నిస్తామని ప్రమాణము చేశారు. శాంతి మంత్ర పఠనముతో ఆరంభమైన సభ జాతీయ గీతంతో ముగిసినది.

... —

ప్రధాని యు. ఎస్. పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 16

ఈ సంవత్సరం డిసెంబరులోయునైటెడ్ స్టేట్సు సందర్శనకు ప్రధాని యు. ఎస్. అధ్యక్షులు నుండి ఆహ్వానంవచ్చిన మాట వాస్తవమని విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

19-11-65 శుక్రవారం మ॥ 12-30కు

గొప్ప విడుదల

అతను మరణించలేదు!

"ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్" తరువాత సైన్స్ ఫి. ఎస్. ఎస్. 117 మిస్టరీ ఉత్తేజభరిత చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117 మరణించలేదు



ప్యాలెస్-హైదరాబాద్

19 తేదీ నుండి 21 వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

మరియు పార్టీ ఆఫ్ లారెల్ అండ్ హార్డీ కూడా ప్రదర్శించబడుచున్నది.

-ప్రీమియర్ ఫిలిమ్ ఎక్స్ఛేంజ్ (మద్రాస్-2) రిలీజ్

ఆఖరి వారం

గ్రేట్ ఓరియంటల్ సర్కస్ గోషామహల్-హైదరాబాద్



రాత్రి సోమవారం 22-11-1965

ప్రతిరోజు 2 ఆటలు: 6-15, 9-30

నేడు సాయంత్రం ప్రదర్శనకు తెలంగాణ కిసాన్ కమిటీ చైర్మన్ శ్రీ టి హయగ్రీవాచారి ముఖ్యఅతిథి

అత్యద్భుతాధునాతనమైన కృత్యములు ప్రదర్శించబడుచున్నవి.

AA

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Hyderabad A. P.